షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 37 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 20 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 34 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 16 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

# అమరావతి నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదం



- ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక బిల్లులకు ఆమోదం
- క్యాబినెట్ సమావేశంలో 21 అంశాలపై చర్చించాం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి
- 475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆమోదం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్ కు నిర్ణయం

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం) ఉదయం 11 గంటలకు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇరవై ఒక్క అంశాలు ఏజెండాతో ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి పనులను రద్దుచేసి తిరిగి మాడిఫై చేసిన ఐదు పనులకు రీ టెండర్ పిలిచేందుకు, అగ్రిమెంటు గడువు పొడిగించేందుకు క్యాబినెట్‌లో ఆమోదించారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజినీరింగ్ పనులకు రూ.8821 కోట్లు పరిపాలన అనుమతులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో 25 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు రూ.24316 కోట్లు మంజూరుకు ప్రతిపాదనకు ఆమోదించారు. 176 మంజూరు కేడర్ స్ట్రెంత్‌ను నూతనంగా ఏర్పాటైన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదించారు. ఈ సమావేశం వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. నేటి మంత్రివర్గ సమావేశంలో 21 అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు. గతంలో చేపట్టకుండా నిలిపివేసిన పనులను పునఃపరిశీలిస్తామని చెప్పారు. పరిశీలన తర్వాత ఆయా ప్రాజెక్టులు తిరిగి చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ముఖ్యంగా, అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు నేటి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందని తెలిపారు. మూడేళ్లలో రాజధాని పనులు - మిగతా 3లో



# పోరు బాటకు సిద్ధం కండి

చంద్రబాబువి అబద్దాలు, మోసాలు.

సూపర్ సిక్స్ హామీలు అటకెక్కాయి

ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు


ఎక్కడ చూసినా లిక్కర్, శ్యాండ్ మాఫియానే

ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త సోషల్ మీడియా సైనికుడు కావాలి

ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలకు జగన్ దిశా నిర్దేశం

## అమరావతి రాజధాని నిర్మాణానికి
# 31 వేల కోట్లు సిద్ధం

- "అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుంది
- రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు
- అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తాం





**అమరావతి**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. "అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుం దన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని - మిగతా 3లో

# 'వ్యూహం' సినిమా ఫైబర్‌నెట్‌లో టెలికాస్ట్

- గత ప్రభుత్వం రాంగోపాల్ వర్మకు అక్రమంగా రూ.2.10 కోట్లు చెల్లింపు
- అవినీతిపై విచారణ కొనసాగిస్తాం
- ఏపీ ఫైబర్‌నెట్ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి




**అమరావతి**

రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో విడుదలైన 'వ్యూహం' సినిమాను ఫైబర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసినందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆయనకు అక్రమంగా రూ. 2.10 కోట్లు చెల్లించారని ఏపీ ఫైబర్‌నెట్ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి ఆరోపించారు. అమరావతిలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ - మిగతా 3లో

# 24న వైకుంఠద్వార దర్శన టికెట్ల కోటా విడుదల

**తిరుమల**

తిరుమలలో జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు జరుగనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్ల కోటాను డిసెంబరు 24వ తేదీన విడుదల చేయనున్నట్టు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి వైకుంఠద్వార దర్శన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు

## గత ప్రభుత్వం మాదిరి కాదు..
# ఈసారి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ

- టీడీపీలో చేరేందుకు వైసీపీ ఎమ్మెల్యేలందరూ సిద్ధంగా ఉన్నారు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- వైసీపీలో కొనసాగితే ప్రజా వ్యతిరేకత తప్పదని ఎమ్మెల్యేలు ఈ నిర్ణయానికి వచ్చారని వ్యాఖ్య
- త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- ఇప్పటికే చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబుతో టచ్‌లో ఉన్నారు



**అమరావతి**

ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ తలుపులు తెరిస్తే వైసీపీ ఎమ్మెల్యేలందరూ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమన్నారు. ఆ పార్టీలో కొనసాగితే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొవడం తప్పదని ఎమ్మెల్యేలు ఈ నిర్ణయానికి వచ్చారని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలా మంది వైసీ పీ ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఇంకా పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, పలువురు వైసీపీ కీలక నేతలు టీడీపీలో చేరనున్నారని మంత్రి - మిగతా 3లో

# అమరావతి నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదం




-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేసేందుకు నిర్ణయించినట్టు వెల్లడించారు. 45 పనులకు రూ.33 వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇవ్వడం జరిగిందని చెప్పారు.

బుడమేరు, 10 జిల్లాల్లో వరద ప్రాంతాల్లో రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఆమోదించినట్టు తెలిపారు. రూ.50 వరకు ఉన్న రుణాలపై స్టాంప్ డ్యూటీ మినహాయించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కోసం ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా రూ.1000 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వడంపై కూడా నేటి మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపినట్టు మంత్రి పార్థసారథి వివరించారు.

పోలవరం ఎడమ కాలువ రీ-టెండరింగ్ కు ఆమోదం లభించిందని, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించే పథకానికి ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రలో 1.41 లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని వివరించారు. హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదించిందని చెప్పారు. జర్మనీకి చెందిన కేఎఫ్ డబ్ల్యూ ద్వారా రూ.5 వేల కోట్ల రుణానికి కూడా మంత్రివర్గం అనుమతించిందని అన్నారు.

**గత ప్రభుత్వ చేతకానితనం వల్లే ఈ నష్టం: మంత్రి పార్థసారథి**

గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ను నిర్వీర్యం చేసిందని, తాము ఆ పథకాన్ని పునరుద్ధరిస్తామని మంత్రి పార్థసారథి వివరించారు. గత ప్రభుత్వం చేతకానితనం, దుష్పరిపాలన కారణంగా రాష్ట్రం ఎంత నష్టపోయిందో చెప్పడానికి ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని అన్నారు.

ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు జారీ చేసిందని, కొన్ని చిన్న రాష్ట్రాలు సైతం లక్ష కోట్ల నుంచి లక్షన్నర కోట్ల రూపాయల మేర పనులు చేశాయని వివరించారు. మనకంటే చిన్న రాష్ట్రం కేరళ రూ.70 వేల కోట్ల వరకు ప్రతిపాదనలు పంపిందని తెలిపారు. కానీ మన రాష్ట్రంలో రూ.26,804 కోట్లకు ప్రతిపాదనలు పంపి, అందులోనూ రూ.4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. ఇలాంటి నష్టాలు కోకొల్లలు అని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రజలు పరిశుభ్రమైన తాగునీటికి దూరమయ్యారని వ్యాఖ్యానించారు.

**అమోదించిన కీలక బిల్లులివే..**

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్

అమరావతి అభివృద్ధికి హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు కేఎఫ్ డబ్ల్యు నుంచి రూ.16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం.

ఏపీ రిసర్వే ప్రాజెక్టుకు సంబంధించి గ్రామ కంఠం భూముల సర్వే కోసం తీసుకున్న 679 సూపర్ న్యూమరి డిప్యూటీ తహసీల్దార్‌లను మరో రెండేళ్లు కొనసాగించేందుకు అనుమతి

ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి ఓకే చెప్పిన క్యాబినెట్

స్టాంప్ డ్యూటీ మినహాయింపులకు ఆమోదం..

ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు కర్నూలు రూరల్ మండలంలో బి టాండ్రపాడు గ్రామంలో కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్‌లో ఆమోదం

వరద బాధితులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపులు చేస్తూ క్యాబినెట్‌లో ఆమోదం

ధాన్యం కొనుగోలుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు అదనంగా మరి రూ.1000 కోట్లు రుణం జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకొని పౌరసరఫరాల శాఖకు బదిలీ చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదం

**పోలవరం కొత్త టెండర్లకు అనుమతి..**


పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒప్పందం ఇప్పటికే గడువు ముగిసినందున టెండర్లు పిలవడానికి క్యాబినెట్‌లో అనుమతి.


క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ, ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ జాయింట్ వెంచర్ ప్రతిపాదనకు క్యాబినెట్లో ఆమోదం.

ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూలు, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, నోట్ బుక్కులు, ప్రాక్టికల్ రికార్డుల కోసం రూ.32 కోట్ల 45 లక్షల 88వేల 679కు క్యాబినెట్‌లో పరిపాలనా అనుమతి మంజూరు.

475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ డిసెంబర్ 2024 నుంచి మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు కేటాయింపునకు క్యాబినెట్‌లో పరిపాలన అనుమతి.

## అమరావతి రాజధాని నిర్మాణానికి 31 వేల కోట్లు సిద్ధం






-మొదటిపేజీ తరువాయి

ఆయన అన్నారు. అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ-డెమెన్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు.

**అధికారులకు ఆదేశాలు..**

ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ ఈరోజు ఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## 'వ్యూహం' సినిమా ఫైబర్‌నెట్‌లో టెలికాస్ట్

-మొదటిపేజీ తరువాయి




(ఏపీఎస్ఎఫ్ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉంది. 'వ్యూహం' సినిమాను ఫైబర్‌నెట్‌లో టెలికాస్ట్ చేస్తే కేవలం 1863 వ్యూస్ వచ్చాయి. ఒక్క వ్యూకు రూ.100 చొప్పున చెల్లించినా రూ.1.83 లక్షలు అవ్వాలి. పోనీ రూ.2 లక్షలు చెల్లించారనుకుందాం. కానీ, ఈ లెక్కలకు పూర్తి విరుద్ధంగా రూ.2.10 కోట్లు ఇచ్చారు. అంటే ఒక్కో వ్యూకు సుమారు రూ.11 వేలు చెల్లించారు. ఈ లావాదేవీలకు సంబంధించిన స్టేట్‌మెంట్ అంతా మా దగ్గర ఉంది. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం." అని జీవీ రెడ్డి వివరించారు. ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24 వేల కి.మీ మేర కేబుల్ వేసి 10 లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5 లక్షలకు పడిపోయిందని ఆయన వెల్లడించారు.

## అంబేద్కర్ కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై చర్చ జరగాలి: సీఎం చంద్రబాబు

ఢిల్లీలో ఇవాళ చోటు చేసుకున్న పరిణామాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు పలు సూచనలు చేశారు. సున్నితమైన అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలని స్పష్టం చేశారు. మనం మంచి ఉద్దేశంతో మాట్లాడినా, చెడుగా ప్రచారం చేసేవారు ఉంటారని తెలిపారు. వ్యవసాయం దండగ అని అనకపోయినా, నేను ఆ మాట అన్నట్టుగా ప్రచారం చేశారని చంద్రబాబు వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గౌరవం లభించలేదని, అప్పట్లో అంబేద్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేశారు. వీపీ సింగ్ హయాంలో పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. అంబేద్కర్ కు ఎవరిద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై జరగాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి అమిత్ షా... అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడం తెలిసిందే. ఇవాళ పార్లమెంటు ప్రాంగణంలో బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మధ్య తోపులాట జరిగి పలువురు ఎంపీలు గాయపడి ఆసుపత్రిపాలయ్యారు. అమిత్ షాపై కాంగ్రెస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# గత ప్రభుత్వం మాదిరి కాదు.. ఈసారి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ

-మొదటిపేజీ తరువాయి

రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. అలాగే జమిలి ఎన్నికలకు ఎన్‌డీఏ కూటమి భయపడటం లేదన్నారు. ఒకవేళ ఎన్నికలు త్వరగా వచ్చినా వైసీపీ నుంచి పోటీ చేసే అభ్యర్థులే ఉండరని చురకలంటించారు. వైసీపీ అధినేత జగన్ బీఫాంలు ఇస్తామని బతిమాలినా కూడా ఎవరూ తీసుకోవడానికి ముందుకు రారని మంత్రి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**గత ప్రభుత్వ సమయంలో ఫేక్ క్రీడా సర్టిఫికెట్లు వెలుగులోకి వచ్చాయి**

ఏపీలో 2024-2029కి సంబంధించి కొత్త క్రీడా పాలసీని క్రీడా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవి నాయుడు గురువారం విజయవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడా రంగంలో ఉన్న పలు కీలక అంశాలను వీరు ప్రస్తావించారు. గత ప్రభుత్వ సమయంలో ఫేక్ క్రీడా సర్టిఫికెట్లు వెలుగులోకి వచ్చాయని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. ఈ ఫేక్ సర్టిఫికెట్ల వల్ల చాలా మంది క్రీడాకారుల జీవితాలు నాశనమయ్యాయనీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



**2027లో అమరావతిలో**

అందుకే అలాంటి వాటిని కట్టడి చేసేందుకు క్రీడా యాప్ తీసుకొచ్చినట్లు చెప్పారు. అనేక సమస్యలతో క్రీడలు గత ప్రభుత్వంలో నిర్వీర్యంగా మారాయని, కానీ ఇప్పుడు కొత్త పాలసీతో ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడుల ఆధ్వర్యంలో క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా 2027లో అమరావతిలో నిర్వహించబడే నేషనల్ గేమ్స్ గురించి కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

**స్కూల్ గేమ్స్‌పై కూడా..**

గత ప్రభుత్వంలో క్రీడలు అవమానానికి గురయ్యాయని, పలువురు క్రీడాకారులు కన్నీళ్లు పెట్టుకున్నారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. కానీ రాబోయే ఐదు సంవత్సరాలలో క్రీడలలో చాలా మార్పులు వస్తాయని, క్రీడాకారులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడానికి విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా స్కూల్ గేమ్స్‌పై ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నారని తెలిపారు. దీంతోపాటు క్రీడలకు కేంద్రం నుంచి నిధులను తీసుకురావడం కూడా ముఖ్యమైన అంశమని రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కొత్త క్రీడా పాలసీ ద్వారా క్రీడాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వెల్లడించారు.

# పోరు బాటకు సిద్ధం కండి

**అమరావతి :** ప్రభుత్వం చంద్రబాబు నాయుడు చేసే అరాచకాలకు ఎవరూ భయపడొద్దు.. అండగా ఉంటాను.. పోరు బాటకు సిద్ధం కండి అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. గురువారం ఆయన తాడేపల్లిలో అనంతపురం జిల్లా నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కుంభకోణాల మీద కుంభకోణాలు జరుగుతున్నాయి. చంద్రబాబు పూర్తిగా చంద్రముఖిగా మారిపోయారు.. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా.. ఇలా మాఫియాలు చేస్తున్నారన్నారని వైఎస్ జగన్ అన్నారు. ఇలాంటి సమయంలోనే మనం గొంతు విప్పాలని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఆరు నెలలకే చంద్రబాబునాయుడు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోంది. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదు. ఎన్నికల్లో మనం ప్రచారం చేసినప్పుడు, మన పార్టీ తరపున మేనిఫెస్టో విడుదల చేసినప్పుడు నేను చెప్పిన మాటలు అందరికీ తెలుసు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో హామీలు, మోసాలు గురించి నా దగ్గరకు వచ్చిన పార్టీ నాయకులు చాలా మంది చెప్పారు. మనం కుటుంబానికి అంతటికీ మంచి చేశాం. కానీ చంద్రబాబు మోసాలు, అబద్దాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. ప్రతి ఇంటికి మనం మంచి చేస్తే.. ఆయన ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికీ మంచి చేస్తానని హామీ ఇచ్చాడు. చంద్రబాబు ఆయన పార్టీ అభ్యర్థులు ఏ ఇంటికి వెళ్లినా ఇంట్లో ఎవ్వరినీ వదిలిపెట్టలేదు. ఒక మనిషి ఈ స్థాయిలో మోసం చేయగలుగుతాడా అన్నంత గొప్ప మోసం చేశారు. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్లు దాటిన పిల్లవాడు ఇంట్లో కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలు అని ఇంట్లో ఎవరినీ వదిలిపెట్టకుండా ఆశపెట్టారు. ఇవాళ ఆరు నెలల గడవకముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాలై కంటికి కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి మనం ఇవాళ కలిసి అడుగులు వేస్తున్నాం. ఏ నాయకుడైనా ప్రజల తరపున స్పందించ గలగాలి. వారి సమస్యలపై పోరాటం చేయాలి. దీనిపై పార్టీ నాయకత్వాన్ని చైతన్యం చేస్తున్నాం. అప్పుడే ప్రజల్లో అటువైపు అధికార పార్టీ మీద పెరుగుతున్న వ్యతిరేకత మనకు సానుకూలంగా మారుతుంది. ఆరు నెలలకే మనం పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు పాలన అలా నడుస్తోంది.

ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్న విషయం మన కళ్లెదుటే కనిపిస్తోంది. రైతులకు గతంలో పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద ఇచ్చిన రూ.13,500 గాలికెగిరిపోయింది. రూ.20 వేలు ఇస్తానన్న పెట్టుబడి సాయం కూడా మోసమని తేలిపోయిన పరిస్థితుల్లో రైతు సాగు చేస్తున్నాడు. రైతులకు ఉచిత పంటల బీమా దక్కే పరిస్థితి పోయింది. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఇ%-%క్రాపింగ్ ఎక్కడా కనిపించడం లేదు. గతంలో మనం ఆర్బీకేల ద్వారా దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి రైతుకు కనీస మద్దతు ధర వచ్చేటట్టుగా ధాన్యం కొనుగోలు చేసి.. వెంటనే పైకం చెల్లించేలా అక్కడే 'ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్' (ఎఫ్‌టీఓ) కూడా ఇచ్చి, మనం తోడుగా ఉంటే.. ఇవాళ అదే రైతులకు కనీస మద్దతు ధర రాకపోగా,



అంత కంటే రూ.300 నుంచి రూ.400 వరకు తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చింది. అందుకే వారికి మద్దతుగా ఆందోళన కార్యక్రమం చేశాం. మన ప్రభుత్వ హయాంలో ప్రతి 3 నెలలకొకసారి, త్రైమాసికం అయిన వెంటనే పిల్లల తల్లులకు డబ్బులిచ్చి వారి చదువులుకు తోడుగా ఉండేవాళ్లం. ఈరోజు పిల్లలుకు విద్యాదీవెన, వసతి దీవెన రాక ఇబ్బంది పడుతున్నారు. మనం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏప్రిల్‌లో వెరిఫై చేసి మే నెలలో ఇచ్చే వాళ్లం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రైమాసికాలు గడిచిపోయాయి.

సాగునీటి సంఘాల ఎన్నికలు అప్రజాస్వామికం:

ప్రజాస్వామ్య బద్దంగా జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను అపహాస్యం చేశారు. ఎన్నికలను ఏకపక్షం చేశారు. గ్రామస్థాయిలో ఇవ్వాల్సిన నో డ్యూస్ సర్టిఫికెట్లు, ప్రతిపక్షానికి, సాధారణ రైతులకు ఇవ్వకుండా మీ పార్టీ వారికే ఇచ్చుకుని పోలీసుల సాయంతో ఏకపక్షంగా బుల్డోజ్ చేసి ఎన్నికలు జరిపించుకున్నారు. అలాంటప్పుడు ఎన్నికలు జరపడం ఎందుకు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉషా శ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, శంకరనారాయణ, మొట్టు గోవిందరెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, శివరామిరెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్ తదతరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## అద్దంకి అభివృద్ధికి సహకరించండి

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిశంబర్ 19)

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమయ్యారు. అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధిపై మంత్రి నారాయణతో చర్చించారు. అద్దంకి మిని బైపాస్ కు నిధులు కేటాయించాలని మంత్రి నారాయణను కోరారు. (తరువాయి 4లో...)

# గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19) గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు ఎప్పటికప్పుడు ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ ప్రక్రియను పటిష్టంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలను ఆదేశించారు.

గురువారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిడిలు, ఎపిఓలతో సమావేశమై గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు తదితర అంశాల పై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు పారిశుధ్య ఏర్పాట్ల పై వచ్చే ఫిర్యాదులను అదే రోజు క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను, ఈఓపిఆర్డిలను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా కంట్రోలు రూమును ఏర్పాటుచేసి ప్రతి రోజు మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ఎంపిడిఓ లు, ఏపిడీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. వేజ్ సీకర్స్ ని మొబిలైజ్ చే స్తూ, వారికి ఎక్కువ వేతనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. జనవరి సంక్రాంతి నాటికి జిల్లాలో అన్ని మండలాలలో మంజూరై క్యాటిల్ షెడ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ సరోవర్ పథకం కింద చెరువులను అభివృద్ధి చేయుటకు జిల్లా లోని ప్రతి గ్రామా పంచాయతీలో ఒక చెరువును గుర్తించాలని, ఇప్పటివరకు జిల్లా లోని 729 గ్రామ పంచాయతీల్లో 358 గ్రామాల్లో చెరువులను గుర్తించడం జరిగిందని, మిగిలిన గ్రామాల్లో అభివృద్ధి చేయాల్సిన చెరువులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. లేబర్ బడ్జెట్ అచీవ్మెంట్ కి సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంపాండ్ నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని (తరువాయి 4లో...)

### సలహాదారులకు ఇచ్చిన జీతంలో

# సగం కూడా ఎస్సీ కార్పొరేషన్‌కు ఇవ్వలేదు

### వైయస్ జగన్మోహన్‌రెడ్డి పై ధ్వజమెత్తిన ఉండవల్లి శ్రీదేవి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19) వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన సలహాదారులకు ఇచ్చిన శాలరీలో సగం కూడా ఎస్సీ కార్పొరేషన్ కి ఇవ్వలేదని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధ్వజమెత్తారు. ఎస్సీ కార్పొరేషన్ను పూర్తిగా నిర్వీర్యం చేసి దాని సంబంధించిన బడ్జెట్‌ను నవరత్నాల పేరుతో దారి మళ్ళించారని మండిపడ్డారు. ఒంగోలులోని ఎస్సీ కార్పొరేషన్ ను ఉండవల్లి శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో ఎస్సీలు కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన దాఖలాలు లేవని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ బిసి కార్పొరేషన్లను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఎస్సీ కార్పొరేషన్ కి 300 కోట్లకు పైగా నిధులు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని గుర్తు చేశారు. త్వరలో రాష్ట్రంలోని ఎస్సీ కార్పొరేషన్ ఈడీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఎలాంటి యూనిట్లు అవసరమవుతాయో గుర్తించి అందుకు అనుగుణంగా వాటిని పొందుకునేలా చర్యలు తీసుకోనున్నట్లు ఉండవల్లి శ్రీదేవి స్పష్టం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ సుధీర్, తదితరులు ఉన్నారు.

### శ్రీ హరిహర క్షేత్రంలో

# అంగరంగ వైభోగంగా ధనుర్మాస వ్రత వేడుకలు

విశేష పూజలు నిర్వహించి ధనుర్మాస వ్రత పూజలు నిర్వహించిన
శిద్దా లక్ష్మి పద్మావతి, శిద్దా సుధీర్ కుమార్
తిరుప్పవాడ సేవలో మావులేటి శివ రామ్ దంపతులు
ప్రాతఃకాలంలో గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామికి
తిరుప్పావై పారాయణం
నయన మనోహరంగా స్వామి అలంకరణ



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిశంబర్ 19)

51 కేజీలతో పులిహోర, 616 మినప గారెలు, డ్రై ఫ్రూట్స్, పుష్పమాలికలతో సాక్షాత్తు తిరుమల "శ్రీవేంకటేశ్వర స్వామి" వారి రూపమును అలంకరణగా తయారు చేసి "శ్రీ హరిహారక్షేత్రం, శ్రీవారి మహామండపం" నందు "స్వామి వారి దర్శనం భక్తులను అలరించింది. విశేష అలంకారాలతో మహా మండపం సాక్ష్యత్తు వైకుంఠం తలపించింది.

స్వామి వారి దర్శనం చేసుకున్న భక్తులు

ప్రాతఃకాలంలో స్వామి వారికి తిరుప్పళాండు, తిరుప్పల్లెలుచి,

(తరువాయి 4లో...)

# సిఎం చంద్రబాబును కలిసి ఎమ్మెల్యే ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 19)



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గురువారం అమరావతిలో కలిశారు. కనిగిరికి మంజూరైన ట్రిపుల్ ఐటి కళాశాల వైసీపీ ప్రభుత్వంలో అడుగు ముందుకు వేయలేదన్నారు. ముఖ్యమంత్రిగా మీ హయాంలో శంఖుస్థాపన చేసిన ట్రిపుల్ ఐటి పనులు త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోనే వెనుకబడ్డ కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని సిఎం దృష్టికి తీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. కనిగిరి పట్టణంలో వైసీపీ పాలనలో అభివృద్ధి అనేది లేదన్నారు. జనాభాతో పాటు ట్రాఫిక్ పెరుగుతుందని, కనిగిరి పట్టణంలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కావాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల కనిగిరిలో కురిసిన వర్షాల వల్ల చెరువులకు నీరు వచ్చిందన్నారు. కానీ తూముల లీకులతో నీరు వృధాగా పోతుందన్నారు. దీని వల్ల చెరువుల నీరు వాగుల ద్వారా సముద్రం పాలవుతుందన్నారు. చెరువుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి వచ్చే వేసవిలో చెరువులకు మరమ్మత్తులు జరిగేలా చూడాలని సిఎంను కోరారు. నియోజకవర్గంలో వలసలు ఎక్కువని, వలసల నివారణకు, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# త్రీ ఘర్షణ షార్ట్ ఫిలింను ఆదరించండి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 19)




పొదిలికి చెందిన కళాకారులు, నటులు చిత్రీకరించిన త్రీ ఘర్షణ షార్ట్ ఫిలిం ఈ నెల 20న రిలీజ్ అవుతున్న సందర్భంగా గురువారం సాయంత్రం పొదిలి పట్టణంలోని ది పొదిలి కేఫ్ నందు చిత్ర బృందం విలేకరుల సమావేశం నిర్వహించారు. ముగ్గురు యువకులు తమ తమ లక్ష్యాలను చేరుకునే క్రమంలో తమ జీవితంలో ఎదురైన సంఘటనల ఇతిరుత్తంతో తీసిన ఈ షార్ట్ ఫిలిం ఎంతో అద్భుతంగా వచ్చినట్లు నటులు చెప్పారు. షార్ట్ ఫిలిం తీసేటప్పుడు తమకు ఎదురైన అనుభవాలు, చిత్రీకరణ సమయంలో తమకు సహకరించిన చిన్ననాటి స్నేహితుల టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం విడుదలయ్యే (తరువాయి 4లో...)

## గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి



ఆదేశించారు. జిల్లాలో హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద 2055.2 ఎకరాల విస్తీర్ణంలో 968 పనులు మంజూరు చేయగా 365 పనులు చేపట్టి 782.84 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన 603 పనులు పూర్తీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జాబ్ కార్డ్ ఫూరిఫికేషన్ పై ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. చేసిన పనికి తప్పని సరిగా నిర్ణీత గడువులోపు పేమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద సరాసరి వేతనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లను, ఎపిడిలను ఆదేశించారు. రానున్న వేసవి కాలంను దృష్టిలో వుంచుకొని ఇప్పటి నుండే గ్రామాల్లో అవసరమైన తాగునీటి అవసరాలను గుర్తించి డిమాండ్ సర్వే పక్కాగా చేపట్టి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కమ్యూనిటి టాయిలెట్స్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లా లో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యం మేరకు పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిడిలు, ఎపిఓ, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి అభివృద్ధికి సహకరించండి

సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్.ఎస్.పీ కెనాల్ కు ఇరువైపులా మిని బైపాస్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని పురపాలక మంత్రి నారాయణని కోరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీనితో పాటు అద్దంకి పట్టణంలో వీధి దీపాలకు, సీసీ రోడ్ల నిర్మాణానికి, ఇతర బ్యూటిఫికేషన్ పనుల కోసం సరిపడా నిధులను కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు.

## సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 19)

మండలంలోని వాలిచర్ల గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి పోలేరమ్మ గుడి వరకు 35 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డును కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంజూరు చేయగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం నాడు కుందూరు నారాయణరెడ్డి,దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, మల్లెల వెంకటరెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉగ్ర నరసింహారెడ్డి హనుమంతునిపాడు మండల అభివృద్ధిలో వెనకడుగు వేయకుండా ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణాలకు అత్యధిక నిధులు ప్రభుత్వం ద్వారా సేకరించి రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని అందులో భాగంగానే వాలిచర్ల గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు . ఈ కార్యక్రమంలో గాయం సుబ్బారెడ్డి, ఓబుల కొండయ్య, అన్నపురెడ్డి జనార్దన్‌రెడ్డి, మల్లెల వెంకటేశ్వర్‌రెడ్డి, బేతం బాలు, కత్తి ఏబు, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో అంగరంగ వైభోగంగా ధనుర్మాస వ్రత వేడుకలు







తురుప్పావై పారాయణము, ప్రథమ ఆరాధన, అర్చన, నైవేద్యం, హారతి, శాత్తు మొర్రై, నాలుగవ పాశురం సమర్పణ భక్తులచే సామూహిక విష్ణు సహస్ర పారాయణము ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి విశిష్ట సేవలో భాగంగా తిరుప్పావడ సేవలో మావులేటి శివ రామ్ దంపతులు ఉభయ దాతలు గా వ్యవహరించారు. స్వామి వారికి అమ్మవారికి శివరామ్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మ వతి, శిద్దా సుధీర్ కుమార్ ఆలయంలో వేంచేసి ఉన్న మూల విరాట్టులకు విశేష పూజాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఆలయ అర్చకులు వెంకట హరి వెంకట కుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.ఉభయ దాతలు మావులేటి శివ రామ్, నీలిమ పద్మినిలు భక్తులకు అల్పాహారం, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ శిద్దా కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## త్రీ ఘర్షణ షార్ట్ ఫిలింను ఆదరించండి

ఈ చిత్రాన్ని యూట్యూబ్‌లో ఇన్స్పైరింగ్ ఆసిఫ్ ఛానెల్‌ని సబ్ స్క్రైబ్ చేసుకొని ఆదరించాలని చిత్ర బృందం కోరారు. ఈ కార్యక్రమంలో నటి నటులు, దర్శకుడు అయిన అసిఫ్, మణికంత, మధు, మ్యూజిక్ కంపోజర్ కెన్నీ, కిరణ్మయి, వినోద్ రాజ్, చిన్ననాటి స్నేహితుల బృందం రఫీ, రసూల్, యాసిన్, రోటి యస్థాన్, అశోక్ బండి, తదితరులు పాల్గొన్నారు.









## ఎంపీ వేమిరెడ్డి వినతులపై కేంద్రమంత్రుల సానుకూల స్పందన

### ఎంపీ విజ్ఞప్తుల పరిష్కారానికి కృషి చేయాలని ఆయా అధికారులకు ఆదేశాలు

### ఈ మేరకు లేఖలు విడుదల చేసిన ఆయా శాఖల మంత్రులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ, జిల్లాలో సమస్యలను కేంద్రమంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆయా శాఖల పరిధిలో ప్రజలకు అందాల్సిన సేవలు, ఏర్పాటు చేయాల్సిన వసతులు, సమస్యలను మంత్రులకు వివరించారు. విడవలూరు మండలం పొన్నపూడి పాటూరులో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు కోరుతూ కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌ను కలిసి ఎంపీ వినతి పత్రం అందించారు. అలాగే ఓబీసీ లబ్ధిదారులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఇస్తున్న డీప్‌సీ బోట్లకు సబ్సిడీని పెంచాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. ఎంపీ గారు దృష్టికి తెచ్చిన సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే నెల్లూరులో ఈఎస్ఐ ఏర్పాటు చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు కోరగా.. కేంద్ర లేబర్, ఎంప్లాయ్‌మెంట్, యూత్ మినిస్టర్ మన్‌సుఖ్ మాండవీయ గారు స్పందిస్తూ.. ఎంపీ వినతిని పరిశీలించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక సంగం మండలం చిరమణ పిన్‌కోడ్ 524308ను మార్చి ఏఎస్‌పేట మండలం పరిధిలోకి తీసుకువెళ్లి 524304 పిన్ కోడ్ కేటాయిస్తూ తీసుకుంటున్న నిర్ణయంపై గ్రామస్థులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిని కలిశారు. పిన్‌కోడ్ మార్చితే తాము చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో చిరమణ పిన్‌కోడ్ 524308ను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవాలని ఎంపీ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో కేంద్రమంత్రి స్పందిస్తూ చిరమణకు 524308ను కొనసాగిస్తూ సంగంలోనే ఉండేవిధంగా ఆదేశాలు జారీ చేశారు. కందుకూరులో నిరుపయోగంగా ఉన్న ఖాదీ కార్యాలయం స్థానంలో స్కిల్ డెవెలప్‌మెంట్ ఏర్పాటు కోరుతూ ఎంపీ కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల శాఖ మంత్రి జితిన్‌రామ్ మాంఝీకి విన్నవించారు. దీని పై పరిశీలించి చర్యలు తీసుకోవాలని సదరు మంత్రి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ లేఖ విడుదల చేశారు. దాంతో పాటు బిట్రగుంట రైల్వే అభివృద్ధితో పాటు వివిధ సమస్యలను ఎంపీ వేమిరెడ్డి రైల్వేశాఖమంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందిస్తూ ఎంపీ వినతులను పరిశీలించి, బిట్రగుంటలో రైల్వే అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో ఆరా తీయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## కానిస్టేబుల్‌కు వైద్య సాయం





(షణ్ముఖ వెలుగు, పిసిపల్లి, డిశంబర్ 19)

పెద్ద చెర్లోపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి రవికుమార్ రెండు నెలల క్రితం కనిగిరిలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో అకస్మాత్తుగా రోడ్డు పై పడిపోయాడు. దీంతో వెంటనే అతడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం మంగళగిరిలోని హెల్ప్ హాస్పటల్‌కు తీసుకువెళ్లడం జరిగింది. ఈ క్రమంలో అధిక మొత్తంలో వైద్య ఖర్చులు అవటంతో వారు కొంత కోలుకున్నాక, ప్రస్తుతం సంతనూతలపాడు పరిధిలోని రిహాబిలిటీ సెంటర్‌కు తీసుకొని రాగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా పెద్దచెర్లోపల్లి మండల పరిధిలోని నాయకులైన వేమూరి రామయ్య, కడప ఓబుల్‌రెడ్డి, గడ్డం బాలసుబ్బయ్య, రామకృష్ణారెడ్డి, ఇర్లపాడుకు చెందిన గోవిందయ్య, రమేష్, బ్రహ్మయ్య, భీమయ్య, అలవలపాడు నాగరాజు, కొంతమంది మండల ప్రజల సహకారంతో సుమారు రూ.70 వేలు సమకూర్చి కానిస్టేబుల్ రవికుమార్ కుటుంబ సభ్యులకు ఎస్ఐ జి కోటయ్య చేతుల మీదుగా అందించారు. వారి కుటుంబ సభ్యులకు సాయం అందించిన దాతలకు ఎస్ఐ జి కోటయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీడీవో హరిప్రియ మృతికి సంతాపం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 19)

ఎంపీడీవో హరిప్రియ మృతికి మండల అధికారులు సంతాపం తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ హాలులో గురువారం కృష్ణాజిల్లా ఏ కొండూరు మండల ఎంపీడీవో హరిప్రియ మృతికి సంతాపం తెలిపారు. కొంతసేపు మౌనం పాటించారు. ఎంపీడీవో హరిప్రియ ఆడబిడ్డకు జన్మనిచ్చి ప్రసవ సమయంలో గుండెపోటుతో మృతి చెందినట్లు ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వి శ్రీనివాసులు తెలిపారు. ఎంఈఓ రాందాస్ నాయక్, వెలుగు ఏపీఎం పిచ్చయ్య, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, సచివాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది సంతాపం తెలిపి మౌనం పాటించారు.

## 50, 51వ డివిజన్‌లో క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి ఆహ్వానం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

నెల్లూరు రాంజీ నగర్‌లోని కార్యాలయంలో వైసిపి నాయకులు చీదెళ్ల కిషన్ ఆధ్వర్యంలో 50, 51 డివిజన్ లకు చెందిన స్థానిక యువత వైఎస్‌ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి డివిజన్‌లో జరిగే క్రిస్మస్ వేడుకలకు విచ్చేయాల్సిందిగా ఆహ్వానం అందజేశారు. క్రిస్మస్ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారికి తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి యువతతో మాట్లాడి డివిజన్‌లోని స్థానిక అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన గూడూరి అబ్రహం లింకన్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 19)

సేవ సమితి సభ్యులు సమీక్షంలో కనిగిరి మున్సిపాలిటీలోని పామూరు బస్టాండ్ నందు గల కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చ్ ప్రాంగణంలో ఫంక్షన్ హాల్ నందు కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరులకు, నిరుపేద కుటుంబాలకు గూడూరు అబ్రహం లింకన్ దంపతులు దుస్తులు పంపిణీ చేశారు. సదురు కార్యక్రమంలో సంఘ కాపరులు గూడూరి అబ్రహం లింకన్ బంధువులు మిత్రబృందం మరియు మదర్ సేవా సమితి సభ్యులు అందరి సమక్షంలో కేక్ కట్ చేసి విచ్చేసిన అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియపరిచినారు సదురు కార్యక్రమానికి విచ్చేసిన వారికి భోజన వసతి కల్పించడం జరిగినది సదురు కార్యక్రమం పాస్టర్స్ రెవ గూడూరి జాన్ బంగారయ్య, రెవ్ గూడూరి రవికుమార్ ,గూడూరి నేహా మయ్య , రెవ కె .జోసెఫ్ సిద్ధార్థ్ , పి.జేమ్స్ ఫాస్టర్స్ జీవరత్నం, యేసు రత్నం, యోహాన్ ,యాకోబు, కుంచం జకరయ్య అధ్యక్షతన ఘనంగా దేవునికి మహిమకారముగా జరిగినది .ఈ కార్యక్రమంలో మదర్ సేవా సమితి గౌరవాధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ లోక మానవాళి రక్షణ కొరకు ఏసుప్రభు ఈ లోకమునకు వచ్చినారని ఆయన జీవితము సర్వమానవాళికి మార్గదర్శమని దాన్ని మార్గదర్శకంగా ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఇరుగుపొరుగు వారిని ప్రేమించడం సహాయ సహకారాలు అందించడం ఎదుటివారిని గౌరవించటం ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్, పసుపులేటి అరుణోధర్, మదర్ సేవాసమితి సభ్యులైన ఆర్ఎంపీ డాక్టర్ డి చెంచులు, ఎల్ఐసి నారాయణ, బొట్టు శీను, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.





# సురేష్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

చిరకాల మిత్రుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ గా నియమితులై స్వల్పకాలంలోనే మా ఊరు సమీప ప్రాంతాలకు ఆర్టీసీ సిటీ సర్వీసును ప్రారంభించడం శుభ పరిణామమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. అందరి సహకారంతో ఆర్టీసీని ప్రజలకు చేరువచేస్తానని చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని శాసనసభ్యులు మంత్రులు అందరి సహకారంతో నెల్లూరు ఆర్టీసీని ప్రజలకు అత్యంత చేరువు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు అయ్యప్ప గుడి నుండి అల్లిపురం నరుకూరు వయా చిన్న చెరుకు ఆర్టీసీ సిటీ సర్వీస్ బస్సును ఆయన శాసనసభ్యు లైన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లతో కలిసి నూతన బస్సును ప్రారంభించారు. నెల్లూరు నగరానికి అతి సమీపంలోని పై గ్రామ ప్రజలు చిరకాల వాంఛ నేడు తీరిందని ఆయన సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజర్ మురళిబాబు, వెంకటేశ్వరరావు, శివకేష్ యాదవ్, మురళీకృష్ణ, ధర్మతేజ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చెక్ పవర్ కట్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

నెల్లూరు జిల్లాలోని నార్త్ కొండాయపాలెం సర్పంచ్ కే రమణమ్మ తాత్కాలికంగా మూడు నెలల పాటు రద్దుచేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఎల్ శ్రీధర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కొండాయపాలెంలో నిర్మిస్తున్న సిసి రోడ్లకు సంబంధించి కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ బిల్లులు చెల్లించకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి ఏ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆయన ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సర్పంచి లెక్కచేయకపోవడంతో చెక్కుపవర్ను రద్దు చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ఆమెకు మూడు నెలలు పాటు చెక్కుపవర్ రద్దు చేశారు.

## ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలి

డిపో మేనేజర్ యం సయానా బేగం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 19)

ఆర్టీసీ అమలు చేస్తున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని కనిగిరి డిపో మేనేజర్ యం సయానా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నడపపడుతున్న కార్గో పార్శిల్ మరియు కొరియర్ సర్వీస్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆర్టీసీ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డిసెంబర్ 20వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ వరకు ప్రచార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్గో డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 80 ముఖ్య పట్టణాల్లో డిపోకి 10 కిలోమీటర్లు విస్తరణలో ఈ డోర్ డెలివరీ సదుపాయం ఉందన్నారు. దీనిని ఉపమోగించుకొని 50 కేజీల వరకు కొరియర్లు, పార్శిల్ తక్కువ ఖర్చుతో అతి తక్కువ సమయంలో భద్రంగా సరుకు రవాణా సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## నెల్లూరు జిల్లాలో మొదలైన వర్షం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నెల్లూరు జిల్లా అంతా గురువారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దీని ప్రభావం వల్ల జిల్లా అంతట గురువారం ఉదయం నుంచి వానలు పడుతున్నాయి. ఈ చిన్నపాటి వర్షానికి నెల్లూరు పట్టణం బురదమయంగా తయారైంది. పట్టణమంతా రొచ్చు రొచ్చుగా తయారైంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. పట్టణంలోని ప్రధానంగా ఆత్మకూరు బస్టాండు, రామలింగాపురం బ్రిడ్జి సెంటర్, తదితర ప్రాంతాలలో వర్షపు నీరు నిలబడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# అంబేద్కర్‌ని అవమానించిన హెూం మంత్రి అమిత్ షాను క్యాబినెట్ నుంచి తొలగించాలి

బీసీగా చెప్పుకుంటున్న ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

నిరసనసభలో నిప్పులు చెరిగిన దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)

75 సంవత్సరాల రాజ్యాంగ సమీక్షలో పార్లమెంట్ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను అవమానించిన హెూం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు పట్టణంలోని హెచ్ సి ఎం కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నీలం నాగేంద్ర ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, గుజరాత్ హెూం మంత్రిగా ఉంటూ, ముస్లింలపై ఊచకోతకు కారణమై, రాష్ట్ర బహిష్కరణకు గురైన అమిత్ షాకు అంబేద్కర్ పేరు ఎత్తే నైతిక అర్హత లేదన్నారు. అమిత్ షా రాజు కాదని, అమిత్ షా కుటుంబానికి రాజ్యం లేదని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్ షాకు గుజరాత్ హెూం మంత్రిగా, భారత ప్రభుత్వ హెూం మంత్రిగా పనిచేసే అవకాశం వచ్చిందన్నారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండించాల్సిన ప్రధాని మోడీ, అమిత్ షాను వెనకేసుకురావడం మోడీ గోముఖ వ్యాఘ్రం విధానాలకు నిదర్శనమన్నారు. అంబేద్కర్ వల్లే తాను ప్రధాని అయ్యానని పదేపదే చెప్పుకునే మోడీ మాటలకు, అమిత్ షా వ్యాఖ్యలపై మోడీ సమర్ధనకు పొంతన లేదన్నారు. మను స్మృతే తమ రాజ్యాంగమని, భారత రాజ్యాంగాన్ని అంగీకరించేది లేదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ నీడలో పాలన చేస్తున్న మోడీ అమిత్ షాలు రాజ్యాంగాన్ని మార్చేందుకు అనేక కుట్రలు పన్నుతున్నారని నాగేంద్ర మండిపడ్డారు.



2024 ఎన్నికల్లో రాజ్యాంగాన్ని మార్చేందుకు అవసరమైన 400 ఎంపీ సీట్ల కోసం పోటీ పడి భంగపడ్డ బిజెపి, రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన్ను విరమించుకోకపోవడం అప్రజాస్వామికం అన్నారు. జమిలి ఎన్నికలు జరిపి మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని, 400 ఎంపీ సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కలలు కంటుందన్నారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల పునాదుల మీద నిర్మించబడ్డ భారతీయ జనతా పార్టీకి దమ్ముంటే జమిలి ఎన్నికలు జరపాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికల్లో గెలిచే అవకాశం లేకనే, సాంకేతిక కారణాలతో జమిలి ఎన్నికలను బిజెపి ప్రభుత్వం వాయిదా వేస్తోందన్నారు. అంబేద్కర్ పుట్టినరోజుని జ్ఞాన దినోత్సవంగా అమెరికా ప్రభుత్వం జరుపుకోవటం భారతదేశానికే గర్వకారణం అన్నారు. అంబేద్కర్ - కాంగ్రెస్ ఎప్పటికీ ఒకటి కాదని, అలాగే దళితులు - కాంగ్రెస్ కూడా వేరువేరని బిజెపి గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ను అవమానించడం అంటే భారతదేశ సమగ్రతను అవమానించడమే అన్నారు. అంబేద్కర్కు కాంగ్రెస్ ద్రోహం చేసింది కాబట్టి, మేము కూడా అవమానిస్తాం అనే ధోరణిని బిజెపి నేతలు కొనసాగించటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. భారతదేశపు హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయిన అంబేద్కర్ను, ప్రజల మనసుల నుంచి, ఆలోచనల నుంచి, మార్గం నుంచి తప్పించాలనే మతోన్మాదుల కుట్రలను తిప్పి కొట్టే సత్తా దళిత, బహుజనులకు ఉందన్నారు. దేశ ప్రజలు మోడీ కుట్రలను అర్థం చేసుకోవాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. ఓబీసీలు ఐక్యంగా ఉండాలంటున్న మోడీ, ఎస్సీ ఎస్టీలను మాత్రం వర్గీకరణ పేరుతో చీలుస్తున్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు అన్ని కులాలకు అందేందుకు, ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన రోహిణి కమిషన్ సిఫారసులను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని నాగేంద్ర ప్రశ్నించారు. అంబేద్కరుపై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డుల నుంచి తొలగించాలని, అమిత్రా షాను మంత్రివర్గం నుంచి తప్పించాలని, దేశ ప్రజలకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని దళిత బహుజనులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి రమణయ్య, కసుకుర్తి రాజు, యరమాల శీను, మేకల ఆదినారాయణ, బొనిగల యోగయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులు ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి పిఎంఈజిపి రుణాల మంజూరుక్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కెన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గోల్డ్ ప్రింటింగ్‌రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. ఒక నెలలోగా గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు ముందుకు రావాలనిలేకుంటే రద్దు చేసేందుకు చర్యలు చేపడ్తామన్నారు. ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటుకు కోట్లాది రూపాయలు కేటాయించిందని క్లస్టర్లు మంజూరైన నిర్వాహకులు కూడా ప్రత్యేక శ్రద్ధతో ముందుకొచ్చి ప్రభుత్వానికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంను అమలు చేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. చిన్న మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్‌పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ సమన్వయంతో ఒక మెగా క్యాంపును ఏర్పాటుచేసి రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్ని పత్రాలు సరిగా వున్న పరిశ్రమల యజమానులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎపిఐఐసి జడ్ఎం శేఖర్‌రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు నాగరాజకుమారి, గంగాభవాని, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించిన వారికి అపరాధ రుసుం

(షణ్ముఖ వెలుగు, పిసిపల్లి, డిశంబర్ 19)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు మేరకు పెద్దచెర్లోపల్లి మండల పరిధిలోని పెద్ద అలవలపాడు గ్రామంలో గురువారం ఎస్ఐ జి కోటయ్య నిర్వహించిన వాహనాల తనిఖీల్లో హెల్మెట్ ధరించని వాహనదారులకు, మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలను అతిక్రమించిన వారికి అపరాధ రుసుమును విధించడంతో పాటు వెంటనే అక్కడికక్కడే జరిమానా రుసుమును ఆన్‌లైన్ ద్వారా కట్టించడం జరిగింది. అదే విధంగా



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి వాహనదారులు మోటార్ వెహికల్ యాక్ట్ నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వారికి తెలియజేస్తూ గతంలో విధించిన రుసుములను కూడా వెంటనే ఆన్‌లైన్ ద్వారా గాని దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రాల వద్దకు గాని వెళ్లి పెండింగ్‌లో ఉన్నారన్నారు. కట్టవలెనని చెప్పి మండల పరిధిలోని ప్రజలందరికి పోలీస్‌శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గతంలో విధించిన అపరాధ రుసుములను చెల్లించని వారి వాహనాలను తగిన గడువు దాటిన తర్వాత సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఎంవి యాక్ట్ నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.





# విద్యుత్ సంస్కరణల బిల్లు 2022ను వెంటనే ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఐక్య కార్యాచరణ సమితి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణల బిల్లు 2022ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. విద్యుత్ సంస్కరణల బిల్లు, చండీఘడ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులోని ఏపీసీపీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ కో ఛైర్మన్ తేళ్ల అంజయ్య మాట్లాడుతూ, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ జరిగితే అన్ని వర్గాల ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్ర పాలిత ప్రాంతం చండీఘడ్ విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణ చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు. అలాగే, బీజేపీ పాలిత ఉత్తర్ ప్రదేశ్‌లో కూడా విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ యత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ ప్రయత్నాలను ఆయా రాష్ట్రాలలోని విద్యుత్ ఉద్యోగులు ఐకమత్యంగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నారన్నారు. వారి పోరాటాలకు మనందరం మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన రాష్ట్రంలో కూడా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రైవేటీకరణ భూతం పొంచి ఉందన్నారు. మనందరం మేల్కొని ఈ ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. సీపీడీసీఎల్ జేఏసీ అధ్యక్షుడు ఆర్.సంజీవరావు మాట్లాడుతూ, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐకమత్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విద్యుత్ జేఏసీ చైర్మన్ సీహెచ్ హరికృష్ణ, ఏపీసీపీడీసీఎల్ విద్యుత్ జేఏసీ చైర్మన్ రాచగర్ల సంజీవరావు, రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ టి అంజయ్య, జిల్లా జేఏసీ కన్వీనర్ కెవి రవి, ఎన్ జయకర్, విఎల్ నరసింహారావు, సీహెచ్ కాంతారావు, ఏవి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో దుకాణానికి వచ్చిన బాలిక పట్ల అసభ్య ప్రవర్తన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

11 ఏళ్ల బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన కేసులో ఓ వ్యక్తికి గురువారం గూడూరు కోర్టు జైలు శిక్ష విధించింది. గూడూరు రాణి పేటకు చెందిన జనార్ధన్ చిల్లర దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణం కు వచ్చిన బాలిక పట్ల నిందితుడు అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులు సాక్షాదారాలు పరిశీలించిన పోలీసులు నిందితుడు పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసు విషయంలో గురువారం నిందితుడికి కోర్టు శిక్ష విధించింది.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేసిన అమిత్షాను భర్తరఫ్ చేయాలి




**పార్లమెంటు సాక్షిగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలి**

**అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ, జనసేన, వైసిపి అధినేతలు మౌనం వీడాలి**

**కెవిపిఎస్-వ్యవసాయ కార్మిక సంఘం**

**జిల్లా కార్యదర్శులు బి రఘురామ్, కంకణాల ఆంజనేయులు డిమాండ్**

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను తక్షణం బర్తరఫ్ చేయాలని, పార్లమెంటు సాక్షిగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని లికెవిపిఎస్- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు బి రఘురామ్, కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం స్థానిక ఒంగోలు నగరంలోని కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి లికేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవని అన్నారు. పార్లమెంటు సాక్షిగా బహిరంగంగా డాబిఆర్ అంబేద్కర్ ని అవమానించడం అంటే పార్లమెంటుని, రాజ్యాంగాన్ని, దేశభక్తులను, మహనీయులను అవమానించడమే అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఎన్నికైన వ్యక్తి రాజ్యాంగ నిర్మాతని కించపరచడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. సమాజంలో అంటరానితనం, కుల వివక్ష పోవాలని, సామాజిక అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప ఉత్తమ దేశ భక్తుడు, మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో నిజమైన అభివృద్ధిని కాంక్షించి జీవితాంతం కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అలాంటి వ్యక్తిపై నోరు పారేసుకోవడం అన్యాయమన్నారు. మనువాదులు, సంఘపరివార్ శక్తులు తమ మనసులోని అంబేద్కర్ పై ద్వేషాన్ని, విష భావజాలాన్ని బయటపెట్టారని అన్నారు. కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు మంచిగులపాటి శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ అధికారంలో ఉంటూనే రాజ్యాంగాన్ని, పార్లమెంటుని, చట్టాలను కించపరుస్తున్నారన్నారు. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని దెబ్బతీస్తూ మను ధర్మాన్ని ముందుకు తెస్తూ ప్రజల భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. లికెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, అఖిలభారత మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పఠాన్ కరిముల్లా ఖాన్ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను తక్షణం పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ తానే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశంలో ఉన్న అణగారిన ప్రజల మనసులను బాధించిందన్నారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, వారి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నిరంతరం రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అనాలోచితంగా చేసినవి కాదని బిజెపి నిరంతరం రాజ్యాంగానికి, దళిత ప్రజలకి, అణగారిన వర్గాలుకి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై వ్యతిరేతే మాటల రూపంలో బయటకు వచ్చిందని విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలను దేశ ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలన్నారు. అంబేద్కర్ పై బిజెపికి ఉన్న ద్వేషాన్ని, కక్షని పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా బయట పెట్టాడని తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూలి మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి దేశ ప్రజలకు, భారత రాజ్యాంగానికి ఎంత వ్యతిరేకమో ఈ వ్యాఖ్యలు ద్వారా దేశ ప్రజలందరికీ తెలిసిందన్నారు. భగవంతున్ని స్మరిస్తే స్వర్గానికి వెళ్తారని అమిత్ షా చెప్తున్నారని, కాని అంబేద్కర్‌ను స్మరిస్తే ఈ దేశంలో ఉన్న అణగారిన ప్రజలు మరో ఏడు తరాల వరకు అభివృద్ధి చెందుతారని, దేశంలోనే అలాంటి గొప్ప ఖ్యాతిని పొందిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ పై వ్యాఖ్యలు అంటే రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించడమే అని మండిపడ్డారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రమాదం మరింత పెరగబోతోందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉన్నదని, అందుకు ప్రజలందరూ ఐక్యంగా బిజెపి విధానాలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర బహుజన్, అంబేద్కర్ ఆశయ సాధన నాయకులు మధుసూదన్‌రావు, జిఎంపీఎస్ జిల్లా కార్యదర్శి టి తిరుపతిరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి మోజేష్, ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్‌డి హుసేన్, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నలూరు గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

**జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి**



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 19)

మండల కేంద్రమైన పొన్నలూరు గ్రంథాలయాన్ని గురువారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో గ్రంథాలయ సంస్థకు రావలసిన సెస్ గురించి వారితో మాట్లాడారు. అలాగే ధరావత్తు సభ్యులను ఎక్కువ మందిని చేర్పించాలని గ్రంధపాలకునికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## భార్యపై భర్త గొడ్డలితో దాడి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 19)



అనుమానంతో భార్యపై గొడ్డలితో దాడి చేసిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు మార్కాపురం పట్టణంలోని ఏకలవ్య కాలనీలో ఈ సంఘటన జరిగింది. దోర్నాల మండలం చిన్నగుడిపాడు లో విఆర్ఓగా పనిచేస్తున్న చిన్న కొండయ్య మరియమ్మ దంపతులకు కొన్నేళ్లుగా మాస్ పద్యాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమెపై అనుమానం పెంచుకున్న చిన్న కొండయ్య గురువారం తెల్లవారుజామున గొడ్డలితో దాడి చేశాడు. త్రివ గాయాలైన మరియమ్మను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నిందితుడు చిన్న కొండయ్య పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో సరౌండర్ అయ్యారు.

## 10వ తరగతి మోడల్ పరీక్షను జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)

ఈ నెల 22న యుఎఫ్ఐ వారి సహకారంతో ఎస్ఎఐ నిర్వహిస్తున్న 10వ తరగతి జిల్లా స్థాయి మోడల్ పరీక్షను జయప్రదం చేయాలని చీమకుర్తి మండల ఎస్ఎఫ్ఐ, యుటీఎఫ్ నాయకులు గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఈ మోడల్ పరీక్ష గౌతమీ డిగ్రీ కాలేజీలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, యుటీఎఫ్ నాయకులు కలిసి చీమకుర్తిలోని యుటీఎఫ్ ఆఫీస్ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్‌జిల్లా ఉపాధ్యక్షులు జి దేవరాజు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ వారు నిర్వహించే ఈ మోడల్ పరీక్ష నిర్వహణకు సహకరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులంతా ఈ మోడల్ పరీక్షకు హాజరు కావాలని కోరారు. అందుకు స్కూల్ యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎస్కే అక్బర్, కార్యదర్శి చలువాది శ్రీను, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వాసుబాబు, మండల నాయకులు శ్రీకాంత్, యూటీఎఫ్ మండల నాయకులు వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, బ్రమ్మయ్య, పి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో పలు సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపిటిసి ఆకుపాటి

**జీరో ఖాతాలను ప్రభుత్వ ఖాతాగా మార్చుట**

**పట్టణంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు**

**167బి హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు**

**మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించుట**

(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 19)

పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో జీరో ఖాతాలో ఉన్న భూములు జీరో ఖాతా నుంచి తొలగించాలని, పామూరు టౌన్‌లో ఆధార్ కేంద్రం ఏర్పాటు, హైవే 167బిలో భూములు కొలుపోయిన రైతులకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## దేవరాజుగట్టు నీటి సంఘం అధ్యక్షుడిగా గుమ్మ అచ్చయ్య ఏకగ్రీవం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 19)

మండలంలోని దేవరాజుగట్టు నీటి సంఘం అధ్యక్షులుగా టీడీపీ నాయకులు గుమ్మ అచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాగాల ఈశ్వర్ కుమార్, కార్యనిర్వాహణ కార్యదర్శి గొర్ల పెద్దరామయ్య, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కోనంగి పెద్ద పాలంకయ్య, గొర్ల నాగయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బలవద్ర వారి కళ్యాణ మహోత్సవంలో ఇంచార్జి దద్దాల





(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, డిశంబర్ 19)

చంద్రశేఖరపురం టౌన్ నందు బలవద్ర పెద్దన్న బలబద్ర శాంతమ్మ కుమార్తె సమీరా కళ్యాణ మహోత్సవంలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజ్, మాజీ సర్పంచ్ పులిమి ఆదినారాయణ, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, బోయ మడుగు సర్పంచ్ బొట్ల చిరంజీవి, సంగిశెట్టి వాసు, బోయిన కొండయ్య, తోట రమేష్, సమీరా, సమీర్, ఎలికా, వినోద్, గొబ్బిళ్ళ శీను, నూకముల రాజశేఖర్‌రెడ్డి, సంగటి మహేంద్ర, ఇస్రాయిల్, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వీరమహిళల క్రిస్మస్ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)

ఈ క్రిస్మస్ పవిత్ర దినాల్లో పేదలకు బట్టలు పంచి కడుపునిండా అన్నం పెడితే పైనున్న మా ఆయన ఎంతో సంతోషిస్తాడు అని చెప్పుకొస్తున్న ఇటువంటి అభిమానం జనసేన పార్టీలోనే సొంతమని కిషోర్ గునుకుల అన్నారు. జనసేన పార్టీ సిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నంతలో పదిమంది కి సహాయం చేస్తూ కబాడీ పాలెం లో తనదైన శైలి చూపించిన కీర్తిశేషులు వర కుమార్, వైసిపి హయాంలో పోటీ అంటే ఆలోచించే రోజుల్లో 51వ డివిజన్ నుంచి జనసేన పార్టీ తరఫున వారి సతీమణి శాంతి కళ గారిచే పోటీ చేయించి తన ఖర్చు తోనే ప్రచారం చేసారు. దురదృష్టవశాత్తు వారు మన మధ్య లేకున్నా, వారి సేవలను కొనసాగిస్తున్నారు శాంతికళ .క్రిస్మస్ వేడుకలను పేదలతో పంచుకోవాలని అలా పంచుకుంటే ఆయన ఆత్మ శాంతిస్తుంది అని పంచుకున్న మనోగతానికి జనసేన పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తూ... ఒక స్థాయి తరువాత తమకున్నది చాలు పేదలకు పంచి పెట్టాలని ఆలోచనలు అందరూ ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నాం. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ 30వ డివిజన్ రామకోటి నగర్ నందు గిరిజన కాలనీలో పేదలకు బట్టలు పంచి భోజనం పెట్టడం జరిగింది.తమతో పాల్గన్న సచివాలయం ఉద్యోగితో వారందరికీ రేషన్ కార్డులు ఆధార్ కార్డులో ఉన్నాయా లేదా పథకాలు వస్తున్నాయి లేదో కనుక్కొని..వారికి పట్టా ఇచ్చిన స్థలాల్లో ప్రభుత్వం పథకం కింద స్థలం ఉన్నవారికి ఇంటికి కట్టుకునే రుణాలు ఇప్పించే బాధ్యతను తీసుకోవాల్సిందిగా తెలుపగా, ఇప్పటికీ అప్లై చేస్తున్నామని ఈ 30 కుటుంబాలకి పెద్దలకు తెలియచేసి వీలైనంత త్వరగా ఈ ప్రాంతాలకు రోడ్లు మియూ సౌకర్యాలు వచ్చేటట్లు చేయవలసిందిగా ఉద్యోగి వివరించారు.మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ ,నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి నెల్లూరు కార్పొరేషన్ లిమిట్ కి అతి చెరువులో ఉన్నాయి ప్రాంతానికి కావలసిన సదుపాయాలు అందే విధంగా చేస్తానని తెలిపారు.







# మాదిగలకు అన్ని విధాల అండగా ఉంటా



### ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగ జాతి సొత్తు
### గత ఐదు సంవత్సరాల కాలం రాజ్యాంగ విరుద్ధ పాలన
### అభివృద్ధికర రాజకీయాలను స్వాగతిస్తాం
### లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు
### మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో
### ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)**

బాధితులకు అన్ని విధాల అండదండగా ఉంటానని, మాదిగల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు హామీ ఇచ్చారు. మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుజన్ మాదిగ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాణిక్యరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంగోలు ఉద్యమాలకు పురిటిగడ్డ అన్నారు. అనేక ఉద్యమాలలో పాల్గొన్న సందర్భంలో అంబేద్కర్ భవన్లోని నిద్రపోయే వాళ్ళమని గుర్తు చేసుకున్నారు. మాదిగలు ఎంఆర్పిఎస్ పెట్టకు ముందు, ఇచ్చిన తర్వాత అనే రెండు విభాగాలుగా విభజించు కోవచ్చు అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం తర్వాతే సమాజంలో మాదిగలకు గౌరవం పెరిగింది అన్నారు. ఎంఆర్పిఎస్ ఉద్యమం ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. అది మాదిగ జాతి ఉద్యమ స్ఫూర్తి అన్నారు. ఎస్సీ వర్గీకరణ చరిత్రకు 1991 లోనే చీరాలలోనే రూపకల్పన జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని వ్యక్తిగతంగా కాకుండా సిద్ధాంతపరంగా విభేదించాలన్నారు. రాజకీయాలలో కూడా ఉద్యమ స్ఫూర్తితోనే ముందుకు



సాగుతున్నామన్నారు. అన్న ఎన్టీఆర్ మాదిగలకు తగిన గౌరవం ఇస్తే, చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండటమే కాకుండా తన హయాంలో అమలు చేసి చూపారన్నారు. అందుకే తాను తెలుగుదేశం పార్టీలో చేరాను అన్నారు. కథ వైసిపి పాలనలో రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగిందన్నారు. అంబేద్కర్ పేరుతో ఉన్న పథకాలను సైతం తీసివేసేందుకు జగన్ వెనకాడ లేదన్నారు. దళితులకు ఉన్న హక్కులను కాల రాశారన్నారు. వందల సంవత్సరాల క్రితమే బ్రాహ్మణులకు, కమ్మవారికి, రెడ్లకు కుల సంఘాలు ఉన్నాయని, మాదిగలు మరిన్ని కుల సంఘాలు పెట్టి మరింత చైతన్యం కావాలని కోరారు. వేరే కులాలలోని ఐఏఎస్లు, నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అవినీతి కోపంలో కూరుకు పోతుంటే, మాదిగ ఉద్యోగులు మాత్రం అవినీతి రహితంగా గౌరవప్రదంగా జీవిస్తున్నారన్నారు. నీచ రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మాల సోదరులను కలుపుకుపోవాలని కోరారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. విద్వేషాలకు దూరంగా ఉండాలని, ఇతరులకు సాయం చేయటమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేకును పిల్లి మాణిక్యరావు, ఉండవల్లి శ్రీదేవి, కొమ్మూరి సృజన్ మాదిగ తదితరులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఫ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్లో క్రీస్తు సందేశాన్ని వినిపించి ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో తెళ్ళ రవికుమార్, సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, గద్దే త్యాగరాజు, పాటిబండ్ల రాజశేఖర్, బాలాజీ, జయరాజ్, అంగలకుర్తి ప్రసాదు, మాదిగ సమాజ వర్గానికి చెందిన పలువురు నాయకులు, అధికారులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## థైక్వాండోలో సత్తా చూపిన గుంటూరు ఆక్స్‌ఫర్డ్ తేజం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)**

ఈ నెల 14, 15 తేదిలలో 27 ఏఐటీఏ నేషనల్, 1టీఎఫ్ తైక్వాండో చాంపియన్‌షిప్ 2024, అన్‌డ్రిల్లా స్పోర్ట్స్ అకాడమి న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన థైక్వాండో పోటీలలో స్థానిక అన్నవరప్పాడు గుంటూరు ఆక్స్ ఫర్డ్ హైస్కూలు 9వ తరగతికి చెందిన "దారా క్రాంతి ప్రీతమ్" అనే విద్యార్థి గోల్డ్ మెడల్ ను సాధించాడు. ఈ చదువుతో పాటు క్రీడలలో తన సత్తా చూపిన ప్రీతమ్ ను ప్రిన్స్ పాల్ శ్రీమతి ఆలా పద్మావతి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి క్రాంతి పీతమ్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిచ్చే ఆక్స్ ఫర్డ్ స్కూల్ యాజ మాన్యానికీ, తనకు అన్ని విధాలా సహాయ సహకారాన్నందించే తల్లి దండ్రులకు, తనను తీర్చిదిద్దిన కోచ్ గోలి శ్రీనుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 19)**

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపే దిశగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడిచెర్ల గ్రామంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై మార్కాపురం సిఐ సుబ్బారావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, ఎస్ఐ రాజమోహన్, టివిపల్లి ఎస్ఐ బ్రహ్మానాయుడు, సిబ్బంది కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.3,05,800, 3 బైక్‌లు, ప్లే కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

## పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులు కీలకం





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, డిశంబర్ 19)**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లు కీలక బాధ్యత వహించాలని మండల అభివృద్ధి అధికారి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయ సమావేశ మందిరంలో గురువారం గ్రామ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులకు ఎంపీడీఓ పర్యవేక్షణలో సుస్థిర అభివృద్ధి-లక్ష్యాలపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి, ప్రణాళికల పై చర్చించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు నిర్వర్తించాల్సిన బాధ్యతల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది, గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 19)**

పొదిలి పట్టణంలోని అయ్యప్పస్వామి గుడిలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి వారి చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యక్కలి శేషగిరిరావు, అప్పల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 19)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుందామని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవకార్యక్మల వివరాలు, కేక్ కటింగ్, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అన్నదాన కార్యక్రమంపై కార్యక్రమాలు అన్నింటిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆహ్వానించారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి
## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన

### - మోకాళ్ళ పై కూర్చొని వినూత్నంగా నిరసన - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో నిన్నటి రోజు కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటాలను కాంగ్రెస్ పార్టీ జెండాలను చేబుని పెద్ద ఎత్తున మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలియజేశారు. బి.జె.పి హటావో! దేశ్ కు బచావో, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి, కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించాలి అని నినదిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ, భారతదేశం పట్ల భారత రాజ్యాంగం పట్ల బిజెపికి, అమిత్ షాకు, మోడీకి గౌరవం లేదని అలాగే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల నమ్మకం లేదని అందువల్లనే మాటిమాటికి అంబేద్కర్ని దూషిస్తూ మాట్లాడటం బిజెపి వారికి ఫ్యాషన్ అయిందని ఇది చాలా దుర్మార్గమని అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అలాగే అతనిని కేంద్ర మంత్రివర్గం నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల ఆది నుంచి బిజెపి వాళ్లు వివక్ష చూపుతున్నారని భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని అది సమంజసం కాదని అమిత్ షా నిన్న రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను తిరిగి వెనక్కి తీసుకోవాలని భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పాలపర్తి విజేష్ రాజ్ , కో-ఆర్డినేటర్, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ" ఈవీఎంల టాంపరింగ్ ద్వారా గత పది సంవత్సరాలుగా అధికారంలోకి వస్తున్న బీజేపీకి ప్రజాస్వామ్యం పట్ల, రాజ్యాంగ నిర్మాత పట్ల గౌరవం లేదు. అధికార మదంతో, అహంకారంతో ప్రవర్తిస్తున్నారు. రాజ్యాంగ నిర్మాణం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నేత అంబేద్కర్. ప్రజాస్వామ్యం వైపు భారతదేశాన్ని నడిపించిన మహనీయుడు అంబేద్కర్" అని అన్నారు. కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్ మాట్లాడుతూ " అంబేద్కర్ని అవమానించడం చాలా హేయమైన చర్య, అహంకారం తో నోటికి ఇష్టంవచ్చినట్టు మాట్లాడుతున్న బిజెపి నాయకులకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు, అమీషా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి" అని అన్నారు. ఎన్ఎస్‌యుఐరాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చందు నాయక్ మాట్లాడుతూ " చరిత్రను వక్రీకరిస్తున్నారు భావి తరాలకు తప్పుదోవ ప ట్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది, అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన గొప్ప కృషి వల్లనే ఈ రోజుకి మన దేశం ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు వెళ్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ కైపు వెంకటకృష్ణారెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్, కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, ఎన్ఎస్‌యుఐరాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శ రవి, పార్టీ సీనియర్ నాయకులు, దళిత ఉద్యమ నేత విజయేంద్ర బహుజన్, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ సెల్ అధ్యక్షులు పులిపాటి రాఘవులు, నాగులుప్పలపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లూరి రమేష్, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్లా జిల్లాని, షేక్ భాష, షేక్ నాయబ్ రసూల్, సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షేక్ వలి, అంకబాబు, తదితరులు పాల్గొన్నారు.





# స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్




## 600 మంది పేదలకు దుప్పట్లు పంపిణి

### స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు సేవలను అభినందించిన కనిగిరి సిఐ ఎస్‌కె ఖాజావలి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 19)**

మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో కనిగిరి చుట్టూ ప్రక్కన గ్రామాల్లోని, కనిగిరి పట్టణంలోని నిరాశ్రయులుకు నిరుపేదలుకు వితంతువులుకు ఆపదలో ఉన్నవారికి తన వంతు ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ నిస్వార్థ సేవ చేస్తున్న స్నేహస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి సుధీర్ బాబు యొక్క సేవలో అభినందనీయమని కనిగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఖాజావలి పేర్కొన్నారు గురువారం కనిగిరి స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సుధీర్ బాబు తల్లిదండ్రులైన కీర్తిశేషులు డి మోహన్ రావు వారి సతీమణి కృపమ్మల జ్ఞాపకార్థం, సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి సుదీర్ బాబు అధ్యక్షతన కనిగిరి మండలంలోని గ్రామాల్లోని వితంతువులకు, వృద్ధులకు నా అనే వారిని కోల్పోయిన నిరాశ్రయులకు వారికి చలికాలం ఉపయోగపడే విధంగా 600 మందికి రగ్గులు, అల్పాహారం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేద వర్గాలకు వారి ఆకలి తీర్చడంలో వారి అవసరాలు తీర్చడంలో సుధీర్ బాబు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఎటువంటి లాభాపేక్ష



లేకుండా తన తన కష్టపడిన దాంట్లో తనకు వచ్చినటువంటి సంపాదనలో కొంత పేదలకు సహాయం చేయడం నిజంగా అభినందనీయమన్నారు. సుధీర్ బాబు చేసే సేవా కార్యక్రమాలకు తమ పోలీస్ శాఖ నుండి ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. సాయి కృష్ణ మల్టీస్పెషల్టి హాస్పటల్ అధినేత డాక్టర్ పెరుగు మురళీకృష్ణ మాట్లాడుతూ సుధీర్ బాబుతో తనకు సుమారు పది సంవత్సరాల నుంచి పరిచయం ఉందని, ప్రమాదంలో గాయపడిన వారికి రక్త నిల్వలు తక్కువ ఉండి ప్రసవమయ్యే గర్భిణీ స్త్రీలకు, వివిధ రోగాలతో బాధపడుతూ రక్తం అవసరమైన వారికి సుధీర్ బాబుకి మనం తెలియజేసినట్లయితే కచ్చితంగా సుధీర్ బాబు 10 నిమిషాల్లో వారికి సంబంధించిన గ్రూపుకు సమకూర్చి వారి ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఒంగోలు బి వి సాగర్ మాట్లాడుతూ సుధీర్ బాబు చేసే సేవలను మనం ఎంత చెప్పినా తక్కువే అవుతుందని భగవంతుడు చెప్పినటువంటి నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే మంచి సూక్తిని పూర్తిస్థాయిలో అవలంబిస్తూ, ఆచరిస్తూ కార్యాచరణలో పెట్టి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

తన సొంత నిధులతో అటవీ ప్రాంతంలో వాటికోసం ఇనుప గూడులు ఏర్పాటు చేసి ప్రతి రోజు తన మిత్ర బృందంతో కొన్ని కిలోమీటర్లు అటవీ ప్రాంతంలోకి వెళ్లి ఆ గూడులో పక్షులకు, మృగాలకు మంచినీరు నింపి వాటి దాహార్తి తీర్చి ప్రాణాలు కాపాడుతున్న మనసున్న మంచి మనిషి సుధీర్ బాబు అని అన్నారు. అతని యొక్క సేవా కార్యక్రమాలను ఎప్పుడు ప్రోత్సహిస్తూ తన వెన్నంటి ఉంటున్న తన సతీమణి అనిత, కుమారుడు డి మోహన్‌కుమార్, కుమార్తె మేరీ సునీత, సుధీర్ చేసే సేవా కార్యక్రమాలను వారు కూడా ప్రోత్సహిస్తూ వారి వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారిని అభినందించాల్సిన అవసరం ఉందన్నారు.

దళిత హక్కుల వేదిక, వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షులు మల్లికార్జున్, దానయ్య, తాతపూడి శ్యామ్ మాట్లాడుతూ సుధీర్ బాబు సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వివిధ సంఘాల పాస్టర్లు, ఆత్మీయమీడియా మిత్రులు,మమతా, రవణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న జన్మదిన వేడుకలు జయప్రదం చేయండి

### మండలపార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 19)**

మండల కేంద్రంలో ఈనెల 21 అనగా శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్ మెహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని హనుమంతునిపాడు వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు కేక్ కటింగ్ జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండల నాయకులు ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సమస్త అధ్యక్షులు, కార్యకర్తలు జగనన్న అభిమానులు విరివిగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

# గూడపు నాగేశ్వర్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన దద్దాల



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, డిశంబర్ 19)**

సిఎస్‌పురం నందు గూడపు పార్థివదేహానికి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజ్, మాజీ సర్పంచ్ పులిమి ఆదినారాయణ, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, బోయమడుగు సర్పంచ్ బొట్ల చిరంజీవి, సంగిశెట్టి వాసు, బోయిన కొండయ్య, తోట రమేష్, సమీరా, సమీర్, ఎలికా, వినోద్, గొబ్బిళ్ళ శీను, వాకముల రాజశేఖర్‌రెడ్డి, సంగటి మహేంద్ర, ఇస్రాయిల్, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు పై ఎమ్మెల్యేకు ఆయన కుమారుడు వినతి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఆయన తనయుడు వినతి పత్రం అందజేశారు. అమెరికాలో చదువుతూ గురువారం వచ్చిన సంగీత్ ఎన్నికల ప్రచారంలో తన దగ్గరికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కుమారుడు తండ్రికి సూచించారు. ఆయన చూపించిన చొరవపై నియోజకవర్గంలో ప్రజలు అభినందించారు.

# దివ్యాంగులకు కాంపోజిట్ రీజినల్ సెంటర్‌లో అందిస్తున్న సేవలు అద్భుతం

### అవసరమైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి

### సీఆర్సీలో దివ్యాంగులకు అందిస్తున్న అన్ని సేవల పై ఆరా తీసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)**

జాతీయ స్థాయి ప్రమాణాలతో సేవలందించే సీఆర్సీ సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం సంతోషంగా ఉందనిసర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్, క్లినికల్ సైకాలజీ, స్పీచ్ అండ్ ఆడియోలాజికల్ సేవలు, ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ, హైడ్రో థెరపి, ఆక్యుపెషనల్ థెరపీ, నైపుణ్యాభి వృద్ధి శిక్షణ తదితర అనేక సేవలు ఉచితంగా అందించడం శుభపరిణామమన్నారు. ఈ సేవల వివరాలన్నింటిని గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి అవసరమైన వారు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించే బాధ్యత అందరిపై ఉందన్నారు. పెద్దాయన ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రత్యేక శ్రద్ధతో అనేక జాతీయ స్థాయి సంస్థలు మన సర్వేపల్లి నియోజకవర్గంలో ఏర్పాటయ్యాయి .సీఆర్సీకి నా వైపు ఎలాంటి సహకారం అవసరమైనా అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగాఉన్నామన్నారు.






# దేవస్థాన భూములను అన్యాకాంతం కాకుండా చూడండి

### ఈవో గిరి రాజు నరసింహ బాబు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 19)**

పామూరు పట్టణంలోని దేవస్థాన భూములను ఎట్టి పరిస్థితిలోనూ వదిలిపెట్టనని, వాటిని తిరిగి దేవస్థానానికి చేర్చాలని ఎమ్మార్వో బి రమణరావు కు దేవస్థాన ఈవో గిరిరాజు నరసింహ బాబు వివరించారు. పామూరు పట్టణంలో దేవస్థానం కు సంబంధించిన పలు భూములు ఆక్రమించారని, తిరిగి దేవస్థానానికి అప్పజెప్పాలని వారు ఎమ్మార్వో కి అర్జీ రూపంలో కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి దీని పై అధికారులతో చర్చించి భూములను దేవస్థానికి అప్పజెప్తానని తెలియజేశారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండించండి

### అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### ఐఎఫ్‌టియు డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 19)**

భారత పార్లమెంటులో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా జరిగిన చర్చలు ముగింపు సందర్భంగా భారత హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ "పదే పదే అంబేద్కర్ పేరు చెప్పుకోవడం ఫ్యాషన్ అయిపోయింది, అన్ని సార్లు దేవుడు పేరు స్మరించి ఉంటే వారికి ఏడు జన్మలకు స్వర్గంలో స్థానం దక్కదని" అత్యంత దుర్మార్గంగా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను నిర్లక్ష్యం చేసిందని పేరుతో అంబేద్కర్‌ను అవమానించాడు. అందువలన హోం మంత్రి అమిత్ షా భారత పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని, హోం మంత్రి పదవి నుండి తొలగించాలని హోం మంత్రిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టి యు) డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం రాజ్యాంగ సభ చే ఆమోదించబడింది. 1949 నవంబర్ 30వ తేదీన ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక "ఆర్గనైజర్" లో భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా వేల సంవత్సరాలుగా భారతీయ సమాజాన్ని దిశా నిర్దేశం చేస్తున్న "మను స్మృతి" ఉండగా భారత దేశానికి మరో రాజ్యాంగం అవసరంలేదని, వేదాలు తరువాత ఆరాధని య్య గ్రంథం "మనుస్మృతి." మనసంస్కృతి, సంప్రదాయాలు ఆచారాలు, వ్యవహారాలు, అలవాట్లు, ఆలోచనలు కు మనుస్మృతి ఆధారమని మనుస్మృతి ఆధారంగానే దేశం నడుసుకోవాలంటూ రాశారని, 1951 ఫిబ్రవరి 16వ తేదీన ఇదే ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక "ఆర్గనైజర్" లో భవిష్యత్ లోమేము అధికారంలోకి ఇస్తే ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతిని అమలులోకి తీసుకొస్తామని స్పష్టంగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రకటించింది, భారతీయ హిందూ సమాజంలో వేల సంవత్సరాలుగా అణచివేతకు గురవుతున్న మహిళలకు హక్కులు కల్పించి స్వేచ్ఛ కల్పించిన "హిందూ కోడ్" బిల్లును న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో బప్రవేశ పెట్టినప్పుడు ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఆర్‌ఎస్‌ఎస్ పెద్ద ఎత్తున అంబేద్కర్ పై విరుచుకుపడిందని, దేశవ్యాప్తంగా సాధువులతో నిరసనలు తెలియజేసి బిఆర్ అంబేద్కర్ భారతీయ కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నాడని విమర్శించారని, ఈ నేపథ్యంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై తన ఆక్క సు ను రాజ్యసభలో వ్యక్తపరిచాడని, నేడు ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం కావడంతో ఆర్‌ఎస్‌ఎస్,బిజెపి శక్తులు ఒకవైపు బిఆర్ అంబేద్కర్ పై కపట ప్రేమను, గౌరవాన్ని ప్రకటిస్తూ మరోవైపు తమ అసలు స్వ రూపాన్ని, ఆలోచనను ప్రచారం చేస్తున్నారని, అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడుతున్నారని అందువలన దళిత,ప్రజాస్వామ్య విప్లవశక్తులు ఏకమై సమైక్యంగా హిందూ ఫాస్టిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అభి ఏక్ ఫ్యాషన్ హూ గయా హై అంబేద్కర్, అంబేద్కర్,అంబేద్కర్, అంబేద్కర్,అంబేద్కర్, అంబేద్కర్ ఇత్నా నామ్ అగార్, భగవాన్ కాలేతో సాత్ జన్మోన్ తక్ స్వర్గ్ మిల్ జాతా (అంబేద్కర్ అంబేద్కర్ అని చెప్పుకోవడం ఫ్యాషన్ అయిపోయింది ఎన్నిసార్లు దేవుడి పేరు స్మరించి ఉంటే వారికి ఏడు జన్మలకు స్వర్గంలో స్థానం దక్కేది).




**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, డిశంబర్ 19)**

మండల కేంద్రమైన మద్రిపూడి చెరువు కట్ట కింద కట్టేల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో రహదారికి అడ్డంగా ఉండడం కారణంగా వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది, విషయం తెలుసుకున్న ఏ ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని 30 నిమిషాల్లో పరిష్కార మార్గం చూపి పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడంతో సమయానికి విద్యార్థులు పాఠశాలలకు చేరుకున్నారు.

# నెల్లూరు జిల్లాలో జికా వైరస్‌పై వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 19)**

వ్యాధి ప్రభావిత గ్రామంగా ఉన్న మద్రిపాడు మండలం వెంకటాపురం లో ప్రత్యేక వైద్య బృందం గురువారం పర్యటించారు వెంకటాపురం గ్రామస్తుల రక్త నమూనాలు సేకరించారు. గ్రామాన్ని పూర్తిస్తాయిలో శానిటైజ్ చేసిన వైద్య అధికారులు. బాలుడి ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వెంకటాపురంలో పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారుల ఆదేశించిన మంత్రి ఆనం ఆదేశించారు. జికా వైరస్ వ్యాధి కారకమైన దోమలను నిర్మూలనకు వైద్యారోగ్య శాఖ చర్యలు చేపట్టింది. వెంకటాపురంలో వైద్య బృందం ఆరోగ్య పరీక్షలు కొనసాగుతుంది.

# సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికరణపై శిక్షణ ఎంపీడీవో ఎన్ విజయ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 19)**

మండల కేంద్రమైన ఉలవపాడు ఎంపిడిఓ కార్యాలయంలో గత 4 రోజులుగా జరుగుతున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికరణపై శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. 2030 నాటికి 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు గ్రామపంచాయతీ స్థాయిలో కృషి చేయాలని ఎంపిడిఓ యన్.విజయ సూచించారు.గ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బంది పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన ఏర్పరచుకొని విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,గ్రామ పంచాయతీ సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ట్రాఫిక్ అంతరాయంగా ఉన్న చిరువ్యాపారుల బండ్లను తొలగించిన సిఐ





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌చార్జి, డిసెంబర్ 19)**
పట్టణంలో జాతీయ రహదారికి ఇరు వైపుల చిరువ్యాపారాలు చేసే వారు ట్రాపిక్ కు అంత రాయం కలిగించకూడదని,తమ పరిమితిలో వ్యాపారాలు చేసుకోవాలని సిఐ ప్రభాకరరావు అన్నారు.గురువారం పట్టణంలో ఆయన ట్రాపిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా రోడ్డుపైన యదేచ్ఛగా వ్యాపారాల కొరకై పెట్టిన తోపుడు బండ్లను తోలగించారు.జాతీయ రహధారిపై అక్రమంగా ఏర్పాటుచేసిన బడ్డిబంకులను,తొపుడు బండ్లను రోడ్డు మార్జిన్ దాటి పెట్టుకోవాలని సూచించారు.ద్వి చక్ర వాహనదారులు తప్తనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించడం వల్ల వాహానదారుడికి,అతని కుటుంభానికి రక్షణకలుగుతుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా నడుచుకోవాలని పట్టణంలో శాంతియుత వాతవరణం నెలకొనేలా సహకరించాలని ఆయన కోరారు.పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని అన్నారు. మరియు యర్రగొండపాలెం ప్రశాంతవాతావరణం కోసం అందరు పాటుపడాలన్నారు. పట్టణంలోని మార్కాపురం, వినుకొండ రహదారుల్లో ఫుట్ పాత్ లను ఆక్రమించి చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారితో ఆయన మాట్లాడారు. ఫుట్ పాత్ కు అవతల తోపుడు బండ్లను పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలే కానీ ఫుట్ పాత్ లను ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం తగదన్నారు. యర్రగొండపాలెం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రజానికాన్ని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలకు సంబంధించిన మెట్లు, షెడ్లపై దుకాణాలు పెడితే ఉపేక్షించేది లేదన్నారు.

కాబట్టి మీరే స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. లేదంటే పంచాయితీ సిబ్బంది చేత వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఆయన వారిని హెచ్చరించారు.

అనంతరం ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న పలువురిపై పెట్టి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్‌కు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 19)**
ఈరోజు ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ అభిమానుల ఆధ్వర్యంలో గురువారం మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ కి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చప్పిడి కోటేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపూడి విజయ్ కుమార్ నాకు చాలా కాలం నుండి సుపరిచితులు. సంతనూతలపాడు నియోజకవర్గ నాగులుప్పలపాడు మండల వాసికి యిలాంటి అత్యున్నత మైన రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కటం సంతోషమని కొనియాడారు. మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మాల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. తన యొక్క పదవికి వన్నె తెచ్చి, బాధ్యతగా మాల కార్పోరేషన్ అభివృద్ధి బాటలో, మాలలను పారిశ్రామికవేత్తలుగా వారు ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ సభ నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం గజమాలతో ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, పెదపూడి విజయ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హైదరాబాద్ శ్రీపతి రాముడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, నిర్వాహకులు మేడికొండ మురళి, సర్పంచ్ పెదపూడి సురేష్, పులిపాటి రాఘవులు, రంపతోటి అంకారావు, కొర్నిపాటి వెంకట్రావు, వాసు మళ్లీ నాగర్జున, పృధ్వి, తలకోల నాగార్జున, కొత్తపట్నం మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, ఎద్దు శశికాంత్ భూషణ్, ఇతర విజయ్ కుమార్ అభిమానులు, మాల ఉద్యోగ సంఘాలు నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.




# రెవిన్యూ సదస్సును ప్రతి మేలు వినియోగించుకోవాలి

### టిడిపి నాయకులు పిడుగు శ్రీనివాసులు




**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 19)**
రాష్ట్ర ప్రభుత్వం,కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అదేశాల మేరకు పామూరు గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ,జనసేన జిల్లా నాయకులు వై.రహిముల్లా, బిజెపి రాష్ట్ర నాయకులు కొండిశెట్టి రమణయ్య, పామూరు మండల తహశీల్దార్ బి.వి.రమణారావు,పామూరు పంచాయతీ కార్యదర్శి అరవిందరెడ్డి, పట్టణ టిడిపి ఫోర్మెన్ కమిటీ మెంబర్స్, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, యస్‌కె గౌస్ బాష, పందిటి హరీష్, పట్టణ బూత్ కమిటీ ఇంఛార్జీస్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు అన్నదానం

### మాజీ సింగల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 19)**
తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి గురువారం స్థానిక పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాలధారణ స్వాములకు అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు భవాని స్వాములకు వెంకటేశ్వర స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరికూటి హనుమంతు దంపతులు వరికుటి చిరంజీవి గుత్తి రాజా కావిటి సుబ్బయ్య దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి హెవీ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### వాహనాదారులను హెచ్చరించిన ఎస్ ఐ చౌడయ్య

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 19)**
హెవీ డ్రైవింగ్ చేస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యర్రగొండపాలెం పాలెం ఎస్ ఐ



పి చౌడయ్య అన్నారు. అంతేకాకుండా వాహనాల రాకపోకలకు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా, రోడ్డు నిబంధనలు పాటిస్తూ ఆటోలను నడుపుకోవాలని ఆయన సూచించారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలో ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటోలపై ఆధారపడి జీవనోపాది పొందుతున్న వారు పోలీస్ వారి సూచనలు, హెచ్చరికలు పెడ చెవిన పెడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డుపై ఉన్న మార్కులోపు వాహనాలను, ద్విచక్ర వాహనాలను నిలుపుకునేలా సూచించారు. లేని పక్షంలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. మొదటి సారిగా హెచ్చరిస్తామని అటు తర్వాత మార్పు రాని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.వారు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. సీరియల్ వారిగా ఆటోలను ఆపుకొని ఆర్టీసీ బస్సులకు ఆటంకాలు కలుగకుండా ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలన్నారు. ఆటోలలో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకొని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవరు డ్రస్ కోడ్ వేసుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుతో భూమి సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 19)**



రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు సంబంధిత వ్యక్తులు ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని పామూరు తాసిల్దార్ బివి రమణారావు, టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉప్పలపాటి హరిబాబులు అన్నారు. రెవెన్యూ సదస్సు ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పట్టాదారుడు మరణిస్తే భార్య, కుటుంబ వారసుల పేరిట భూపత్రాలను మార్చుకునేందుకు మ్యుటేషన్ చేయించుకోవాలని సూచించారు. పట్టా మార్పిడి వల్ల ప్రభుత్వపరంగా రైతు భరోసా, రాయితీ రుణాలు, విత్తనాలు, పంట, నష్టపరిహారాలు అందుతాయని తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యలకు సంబంధించిన సమస్యలను దరఖాస్తు చేసుకుంటే సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో అరవింద రెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, ఆకుపాటి వెంకటేష్,మెంటా నరసింహారావు, పందిటి హరీష్, తడికమల్ల సుబ్బారావు, పిడుగు శ్రీనివాసులు, సుభాని, గుత్తి మహేష్, వాయినేని రాఘవ, షేక్ మస్తాన్, సాగునీటి సంఘం చైర్మన్ పాలపర్తి రమణయ్య, షేక్ గౌస్ బాషా, షేక్ ఖాజా రహమతుల్లా, సరాబు చంద్ర, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

